



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
ఆదివారం 20-4-2025 పేజీలు : 9

# ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ విర్భావం
- ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్‌లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి
- తాళ్ళు,తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు
- సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్

పెద్దపల్లిజిల్లాప్రతినిధి,(ప్రజాజ్యోతి),ఏప్రిల్19ః ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు.

మిగతా 3లో...



ఈ రోజుల్లో యువతలో ఫోన్ వినియోగం ఒక సాధారణమైన విషయంగా మారింది. అయితే, దీనివల్ల వ్యసనం ఏర్పడే ప్రమాదం అధికంగా ఉంది. స్మార్ట్‌ఫోన్ల ద్వారా సోషల్ మీడియా, గేమ్స్, వీడియోలు మరియు ఇతర వినోద కార్యక్రమాలు ఎక్కువగా ఆకర్షిస్తున్నాయి. ఇది వారి వ్యక్తిగత జీవితానికి, చదువుకు, శారీరక ఆరోగ్యానికి, మానసిక స్థితికి కూడా భంగం కలిగిస్తోంది.

8 లో..

# పెరుగుతున్న వ్యసనం

## పడిపోతున్న భవిష్యత్తులు

- వేసవి వేళ మొబైల్ మాయలో యువత







# భూ భారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు
- భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

4 లో..

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ -19: ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం ధర్మారం మండలంలోని నంది మేడారం రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు


**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి-అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ విర్భావం**

**-ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి-తాళ్ళు,తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు**

**-సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**

**పెద్దపల్లిజిల్లాప్రతినిధి,(ప్రజాజ్యోతి),ఏప్రిల్19:**

ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని , దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు





ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో యాసంగి పంట సీజన్ లో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని, వీటిలో సన్న రకం ధాన్యం 1.5 లక్షల మెట్రిక్ టన్నులు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 300 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు ఓపెన్ చేశామని, అవసరమైన టార్పాలిన్ కవర్, గన్ని బ్యాగులు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, ఇతర పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో రైస్ మిల్లర్లతో కూడా ఎటువంటి సమస్యలు లేవని 100 మంది రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ లతో సిద్దంగా ఉన్నారని, రైస్ స్టోరేజి, మిల్లింగ్ కు ఎటువంటి సమస్య లేదని అన్నారు. కోనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులేదే కీలకపాత్ర

**- ఓగులాపూర్ లో ఘనంగా ప్రధాన ఉపాధ్యాయుడి ఉద్యోగ విరమణ వేడుకలు**

**చిగురుమామిడి ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):**

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని,ఉద్యోగ విరమణ పొందిన ప్రతి ఒక్కరు సమాజసేవలో భాగస్వామ్యం కావాలని పలువురు పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న మెడిగా చంద్రశేఖర్ ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన సభను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడు పాత్ర చిరస్మరణీయంగా ఉంటుందని, ఉద్యోగ నిర్వహణలో చేసిన సేవలు పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తాయని తెలిపారు.విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని,అంకితభావంతో పనిచేసిన చంద్రశేఖర్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.పదవీ విరమణ అనంతరం ఆయురాఆరోగ్యాలతో ఉంటూ శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పావని,గ్రామ తాజామాజీ సర్పంచ్ బోయిని



శ్రీనివాస్,మాజీఉపసర్పంచ్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కుటుంబ సభ్యులు లలిత, జోత్స్న,నీతేష్,హరిత,భాను,చిగురుమామిడి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రబియా బస్రి,వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు దుబ్బాక బాల్ రెడ్డి,మల్లినాధశాస్త్రి,గంప చంద్రశేఖర్ పటేల్,ఓదెల్ కుమార్, ఎంఆర్పి బొడ్డు తిరుపతి,సిఆర్పి బెజ్జంకి ఆంజనేయులు,గ్రామస్థులు ఇల్లందుల రాజయ్య,ఎండ్రా అనిల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేర్చాలి

**రామగుండ ఎమ్మెల్యేం రాజ్ ఠాకూర్**



**గోదావరిఖని, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేర్చాలని రామగుండ ఎమ్మెల్యేం ఎం ఎస్ రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు.శనివారం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి,అంతర్గాం మండలాల కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి చేరవేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని తెలిపారు.పేదల కోసం అందుబాటులో ఉంచిన సన్న బియ్యం పథకాన్ని ప్రజలకు వివరించాలని,లబ్ధిదారులకు ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు,పథకాలు గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని,కార్యకర్తలు ప్రజలతో సన్నిహితంగా ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు ముందుండాలని సూచించారు.

# కార్పొరేట్ కళాశాల స్కీమ్ క్రింద నమోదు చేసుకొనుటకు ఏప్రిల్ 30 లోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయాలి

**జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్**

**మే 01 లోపు ఆన్ లైన్ దరఖాస్తుతో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -19:**

2025-26 సంవత్సరానికి రెప్యూటెడ్ (కార్పొరేట్) జూనియర్ కళాశాల స్కీం క్రింద నమోదు చేసుకొనుటకు జూనియర్ కళాశాలలు ఆన్ లైన్ లో ఏప్రిల్ 30 లోపు రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరమునకు కార్పోరేట్ జూనియర్ కళాశాలల స్కీం క్రింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులు, ఈబీసీ విద్యార్థిని, విద్యార్థులకు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు కల్పించుటకు గాను, పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుండి రెప్యూటెడ్ జూనియర్ కళాశాలలను నూతనముగా ఎంపిక చేయుటకు రెసిడెన్సియల్ వసతి కలిగిన, విద్యా బోధన లో ఉన్నత ప్రమాణాలు కలిగి, కాంపిటెటివ్ పరిక్షలలో ఎక్కువ సంఖ్య ఉత్తీర్ణతా శాతము కల్గినటువంటి జూనియర్ కళాశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందన్నారు .ఆసక్తి గల కళాశాలలు తమ కళాశాలల యొక్క 5 సంవత్సరాలకు సంబంధించిన అకాడమిక్ ప్రొఫైల్ తో పాటుగా ఈ-పాస్ వెబ్ సైట్ **(https://telanganaepass.cgg.gov.in)** ద్వారా తమ కళాశాలల యొక్క ఈపాస్ యూజర్ ఐడి, పాస్ వర్డ్ తో లాగిన్ అయి ఏప్రిల్ 30 లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, సదరు కళాశాలలు ఆన్ లైన్ లో రిజిస్టర్ చేసుకున్న తరువాత తమ దరఖాస్తులకు కళాశాల యొక్క బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అనుబంధ దృవీకరణ పత్రం, భవనము, హాస్టల్ వసతి వివరాలు, క్లాసు రూమ్స్ , డార్మిటరీ వివరాలు, అకాడమిక్ రికార్డు, (ఇంటర్మీడియట్ రిజల్ట్ లో కళాశాల ఉత్తీర్ణతా 90 శాతం, మొదటి శ్రేణిలో 50 శాతం ఉత్తీర్ణతా కలిగి ఉండాలి), ఐ.ఐ.టి/జె.ఇ.ఇ./ ఎ.ఇ.ఇ.ఇ.ఇ/యం.సెట్ కాంపిటేటివ్ పరీక్షలో సాధించిన ఫలితాల వివరాలు, ఫ్యాకల్టి వివరాలు ( సీనియారిటి వివరాలు), కళాశాల యొక్క ల్యాబ్ , లైబ్రరీ వివరాలను జతచేసి మే 1 సాయంత్రం 5 గంటల లోగా పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. ఎంపిక కాబడిన కళాశాలలో చదువుచున్న విద్యార్థులకు ట్యూషన్ ఫీజు క్రింద ప్రతి విద్యార్థికి 35 వేల రూపాయలు, ప్రతి విద్యార్థికి పాకెట్ మనీ క్రింద 3 వేల రూపాయలు ప్రతి సంవత్సరం మంజూరు చేయబడుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# అంతర్ జిల్లా వ్యవసాయ మోటార్ల దొంగలు ఇద్దరు అరెస్ట్

-వ్యవసాయ మోటార్ల దొంగలను చాకచక్యంగా పట్టుకున్న పోత్కపల్లి పోలీసులు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి , (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 19:** ఈజీగా డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతో ఇద్దరు నిందితులు గత రెండు నెలలుగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలో లో రైతులు బావులపై, వాగులపై, చెరువు లపై, వ్యవసాయ నీటి అవసరాల కోసం ఏర్పాటు చేసుకున్న మోటార్లు , మోటార్ సర్వీస్ లను నిందితులు దొంగలించారు. ఇట్టి దొంగతనాలకు సంబంధించి సర్కిల్ పరిధిలో కేసులు నమోదు చేయడం జరిగింది. ఇట్టి కేసుల దర్యాప్తు చేస్తున్న పోత్కపల్లి పోలీసులు శనివారం పోత్కపల్లి మండల పరిధిలో శానిగొండ గ్రామం శివారు జమ్మికుంట వెళ్లే రహదారిలో పోత్కపల్లి ఎస్ఐ ఉదయం 10:00 గంటల ప్రాంతం లో వాహనాలు తనిఖీ చేస్తుండగా ట్రాలీ లో ఇద్దరు వ్యక్తులు సిరిగిరి ప్రసాద్ తండ్రి సమ్మయ్య, 25సం, బుడగజంగం, వృత్తి స్క్రాప్ బిసినెస్, ఆర్/ఓ తారకరామ కాలనీ , ఓదెల(ఏ 1), అంగిడి సాయికుమార్ తండ్రి సమ్మయ్య, 22 సం, ఎరుకల కులం, వృతి కూలి, ఆర్/ఓ ఓదెల గ్రామం (ఏ 2) అనుమానాస్పదంగా కనిపించగా వారిద్దరినీ పోలీసులు అదుపులకి తీసుకోని ట్రాలీ ని ఆపి తనిఖీ చేయగా అనుమనస్పదంగా వ్యవసాయ మోటర్స్, కరెంట్ సర్వీస్ వైర్ కనిపించగా దీని మీద పోలీసులు ఆరా తీయగా మొత్తం వ్యవహారం అంతా బయటకు వచ్చింది. వీరి దగ్గర నుంచి 39 మోటార్స్, 750 మీటర్స్ సర్వీస్ వైర్, ట్రాలీ సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు.

**నేరస్తుల వివరాలు:**

(ఏ1)సిరిగిరి ప్రసాద్ తండ్రి సమ్మయ్య, 25సం, బుడగజంగం, వృత్తి స్క్రాప్ బిసినెస్, ఆర్/ఓ ఓదెల గ్రామం (ఏ2)అంగిడి సాయికుమార్ తండ్రి సమ్మయ్య, 22 సం, ఎరుకల కులం, వృతి కూలి, ఆర్/ఓ ఓదెల గ్రామంస్వాదేనం చేసుకున్న వస్తువుల వివరాలు 1.39 వ్యవసాయ మోటార్స్ 2.750 మీటర్స్ సర్వీస్ వైర్ స్వాధీనం. వీటి విలువ మొత్తం కలిపి 10,67,500/- రూపాయలు 3. ఆటో ట్రాలీ

**వివరాల్లోకి వెళితే....**

సిరిగిరి ప్రసాద్, తారకరామ కాలనీ , ఓదెల, పాత ఇనుపసామను వ్యాపారం చేస్తూ జీవిస్తాడు. సరియైన గిరాకి లేక ఆర్థిక ఇబ్బందులు పడుతూ, అతిగా మద్యానికి , జల్సాలకు అలవాటుపడి ఎలాగైనా డబ్బులు సంపాదించాలనే దుర్దేశ్యం తో ఆన్లైన్ బెట్టింగ్ లో డబ్బులు పెట్టి పేకాట ఆడి డబ్బులు పోగొట్టుకొన్నాడు. ఎలాగైనా డబ్బులు సంపదిన్చాలనే చెడు ఉద్దేశ్యంతో చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ, గత 2 నెలల నుంచి ఓదెల గ్రామస్థుడు ఐన అంగిడి సాయికుమార్ తండ్రి సమ్మయ్య తో పరిచయం ఏర్పడి, ఇద్దరం కలిసి మద్యం సేవిస్తూ రాత్రి సమయలలలో ఇద్దరం కలిసి చిన్న చిన్న పాత ఇనుప సామాను దొంగాలి0చి గుర్తు తెలియని వ్యక్తులకు అమ్ముకొనేవారు. వీరి జల్సాలకు డబ్బులు సరిపోక, చుట్టుపక్కల రైతుల కరెంటు మోటర్లు దొంగతనం చేసి అమ్ముకొని నిర్ణయించుకొన్నాని పోత్కపల్లి, కాల్వ శ్రీరాంపూర్, జూలపల్లి, సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో 39 వ్యవసాయ కరెంట్ మోటార్ లు, 750 మీటర్స్ కరెంట్ సర్వీస్ వైర్ ( కాచాపూర్ శివార్ లోని 6 మోటార్లు, కొనరాపేట్ శివారు లోని 1మోటార్, మల్యాల శివారు లోని 100 మీటర్ల వైరు, మడిపల్లి కెనాల్ దగ్గర 01 మోటార్, శివపల్లి శివారు లోని బావి వద్ద 1 మోటార్, కొమిరె ఎస్సారెస్పీ కెనాల్ దగ్గర్ 6 మోటార్ లు , కొలనూర్ శివారులో ని 5 మోటర్లు మరియు పోత్కాపల్లి , శానగొండ శివారులోని 4 మోటర్లు , 17 బావుల వైర్లు 170 మీటర్లు, రూప్నరయనపేట్ మానేరు లోని 23 బోరు మోటార్ ల వైర్లు 270 మీటర్లు, ఓదెల శివారులోని 6 మోటార్లు మరియు రూపనారాయణపేట శివారులోని 200 మీటర్ల వైరు ) ఆటో ట్రాలీలో తిరుగుతూ మోటార్లను ఎత్తుకెళ్ళడం వీరి అలవాటు. బోర్ ల మోటార్ లు, సర్వీస్ వైర్ లు దొంగలించి రైతులకు తీవ్ర నష్టం చేసి రైతులను భయాందోళనలకు గురి చేసారు.ఇట్టి నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్, సిబ్బంది ఏఎస్ఐ రత్నాకర్, హెడ్ కానిస్టేబుళ్లు కిషన్, ప్రవాలిక, కానిస్టేబుళ్లు రాజేందర్, వెంకటేష్, రవి, రాజు, శివశంకర్, శంకర్, రామకృష్ణ, అశోక్, సతీష్, హరీష్, రజిత, ధనలక్ష్మి, తేజస్విని లను పెద్దపల్లి డిసిపి, కరుణాకర్ , పెద్దపెల్లి ఏ సి పి జి కృష్ణ , సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి సుబ్బారెడ్డి గ అభినందించి రివార్డులను అందజేశారు.

# టెడ్ ఎడ్ టాక్స్ లో ప్రతిభ కనబరిచిన భూమరాజు అలేఖ్య

-అభినందించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి):** మానకొండూరు మండలం పోచంపల్లి ఆదర్శ పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్నటువంటి భూమరాజు అలేఖ్య టెడ్ ఎడ్ టాక్స్ లో ప్రతిభ కనబరిచింది.కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికితీయుటకుగాను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ లో భాగంగా పారమిత గ్రూప్ ఆఫ్ స్కూల్స్ తో ఒప్పందంచేసుకొనిటెడ్ ఎడ్ టాక్స్ అను వినూత్నమైన కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు.ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థుల ఆంగ్ల భాషలో ప్రావీణ్యాన్ని వెలికి తీయుటకు పాఠశాల స్థాయి మండల స్థాయి, జిల్లాస్థాయి టెడ్ ఎడ్ టాక్స్ కాంపిటీషన్ ను నిర్వహించడం జరిగింది. ఇందులో భూమరాజు అలేఖ్య ప్రతిభ కనబరుస్తూ అన్ని స్థాయిలలోనూ ఎంపిక కావడం జరిగింది. ఇలా ప్రతిభ కనబరిచినటువంటి నాలుగు మండలాల విద్యార్థులను పారమిత గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వారు పర్సనాలిటీ డెవలప్మెంట్ క్లాసెస్,ఇంగ్లీషు భాషలో నైపుణ్యాలను బాడీ లాంగ్వేజ్, కాంటెంట్ డెలివరీ , ఉచ్చారణ స్ట్రెస్, పాస్, ఇంటోనేషన్ . టైం మేనేజ్మెంట్ వంటి అంశాలలో ప్రత్యేక శిక్షణను ఇచ్చారు.మార్చ్ 15 వ తేదీన కలెక్టరేట్ ఆడిటోరియంలో ఫైనల్ స్టేజ్ కు ఎంపిక కాబడిన 4 విద్యార్థులకు కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. ఈ కాంపిటీషన్ లో భూమరాజు అలేఖ్య నథింగ్ ఇస్ పర్మనెంట్ బట్ ఎవ్రీథింగ్ ఇస్ ట్రాన్సిఎంట్ అను అంశంపై అనర్గళంగా మాట్లాడి అందరి మన్ననలను పొందింది. ఈ టెడ్ ఎడ్ టాక్ ను అమెరికా ప్రధాన కార్యాలయానికి ప్రదర్శన అనుమతి కోసం పంపించడం జరిగింది.పోచంపలి ఆదర్శపాఠశాలప్రిన్సిపల్ యు.పద్మశ్రీ మాట్లాడుతూ మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తున్నటువంటి కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఇంగ్లీష్ అధ్యాపకులైన శ్రీరామ్ శ్రీనివాస్ యం.శైలజ, రాణి లను అభినందించారు.

# వ్యాపార విస్తరణలో తొలి అడుగు విజయవంతం

## సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం



**గోదావరిఖని, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** వ్యాపార విస్తరణ దిశలో సింగరేణి తొలి అడుగు విజయవంతం అయిందని,ఇదే స్ఫూర్తితో ఇతర ఖనిజాల ఉత్పత్తికి ముందడుగు వేస్తామనిసింగరేణి సీఎండీ బలరాం అన్నారు.నైనీ బొగ్గు బ్లాకును ప్రారంభించినసందర్భంగాశనివారంహైదరాబాద్సింగరేణిభవన్లో అధికారులు,ఉద్యోగులు,కార్మిక సంఘాల నాయకులు సీఎండీ ఎన్.బలరాం ను కలసి అభినందనలు తెలుపారు.ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ సింగరేణి ఇతర రాష్ట్రాల విస్తరణలో తొలి అడుగుగా ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు గనిని విజయవంతంగా ప్రారంభించామని,ఇదే స్ఫూర్తితో ఇతర రాష్ట్రాలు దేశాలలో మరిన్ని గనులు,ఇతర ఖనిజ ఉత్పత్తులను కూడా చేపట్టేందుకు సన్నద్ధంగా ఉన్నట్లు తెలిపారు.నైనీ బొగ్గు గని ప్రారంభంతో సింగరేణి ఎక్కడైనా విస్తరించగలదన్న భరోసా,నమ్మకం అందరిలో కలిగిందన్నారు.నైనీ బొగ్గు బ్లాకు సాధన వెనుక రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో పాటు,కేంద్ర బొగ్గు శాఖ మంత్రి,ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి,స్థానిక ఎమ్మెల్యే,వివిధ ాఖలఅధికారుల సహకారం ఉందన్నారు.తాను ఈ ప్రక్రియలో సమన్వయ బాధ్యతను స్వీకరించడం ఒక అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.తొమ్మిదేళ్ల సుదీర్ఘకాలంలో అనేక మంది మాజీ సింగరేణి అధికారులుకూడాతమవంతుగా కృషి చేశారని వారికి అభినందనలు తెలిపారు.సింగరేణి ఇక నుంచి కేవలం బొగ్గుఉత్పత్తిసంస్థగానే కాకుండా ఇతర ఖనిజాల ఉత్పత్తి సంస్థగా కూడా ఎదగనున్నదన్నారు.థర్మల్ విద్యుత్తుతో పాటు,పునరుత్పాదక విద్యుత్తు రంగంలో కూడా విస్తరించనున్నట్లు తెలిపారు.రాష్ట్ర కనీస వేతనాల కమిటీ ఛైర్మన్ జనక్ ప్రసాద్,గుర్తింపు కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ రాజకుమార్ మాట్లాడుతూ నైనీ సాధనలో రాష్ట్ర ప్రభుత్వం చొరవతో పాటు ఛైర్మన్ ప్రత్యేక కృషి ప్రశంసనీయమన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన వీడియో సమావేశంలోఅన్నిఏరియాలజనరల్ మేనేజర్లు,అధికారులసంఘంనాయకులు,గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు,సీ.ఎం.ఓ.ఏ.ఐ ప్రతినిధులు కూడా నైనీ బొగ్గు గనిని సాధించటం ఒక చారిత్రక ఘట్టమని,ఛైర్మన్ కృషి ఎంతో ఉందనిప్రశందించారు.ఈసమావేశంలోఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్)ఎస్.డి.ఎం.సుభాని నైనీ బొగ్గు గని నుండి తీసిన తొలి బొగ్గు పెల్ల తో ఛైర్మన్ ఉన్న చిత్రపటాన్ని జ్ఞాపికగా బహూకరించారు.శాలువతో సన్మానించారు.ఈ సమావేశంలో కొత్తగూడెం నుంచి సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ఎం)సత్యనారాయణరావు,డెరెక్టర్(ఆపరేషన్స్)ఎల్.వి.సూర్యనారాయ ణ రావు,డెరెక్టర్ (పి.పి) అండ్ (పా) వెంకటేశ్వర్లు,జి.ఎం (సీపీపీ) మనోహర్,కార్పోరేట్ విభాగాల అధిపతులు,సింగరేణి భవన్ నుంచి జీఎం (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖర్ రావు,ఆయా ఏరియాల జీ.ఎం లు పాల్గొన్నారు.

# ప్రహరీ గోడ, వాకింగ్ ట్రాక్ కు రు.18 లక్షలు మంజూరు



**చొప్పదండి, ఏప్రిల్ 19( ప్రజా జ్యోతి):** చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి, వాకింగ్ ట్రాక్ అభివృద్ధికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం రు. 18 లక్షలు మంజూరు చేశారు. ప్రహరీ గోడ లేకపోవడంతో పాఠశాలలో తరచూ దొంగతనాలు జరుగుతున్నాయి. అలాగే వాకింగ్ ట్రాక్ అభివృద్ధి చేయాలని వాకర్స్ క్లబ్ సభ్యులు మాజీ కౌన్సిలర్ పెరుమండ్ల మానస గంగయ్యగౌడ్ ను కోరారు. ప్రహరీ గోడ నిర్మాణానికి, ట్రాక్ అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని ఆయన ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మాజీ కౌన్సిలర్ మానస గంగయ్య గౌడ్ కు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వాకర్స్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..

# సింగరేణి అనుబంధ వాణి స్కూల్‌పై జేఏసీ మండిపాటు

**- వాణి స్కూల్ లో మౌలిక సదుపాయాల లేవని జేఏసీ ఆగ్రహం**
**- సెంటినరి కాలనీలో ఫ్లెక్సీలతో నిరసన - సింగరేణి సీఎండీకి విజ్ఞప్తి**

**రామగిరి, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** సింగరేణి అకామిడేషన్ కల్పించిన వాణి స్కూల్ యాజమాన్యం విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నదని ఆరోపిస్తూ, స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు, జేఏసీ (సామూహిక కార్యాచరణ కమిటీ) నేతృత్వంలో పెద్ద ఎత్తున నిరసనలు వెలువడుతున్నాయి. ఈ సందర్భంగా సెంటినరి కాలనీలో శనివారం పలు ఫ్లెక్సీలు పెట్టి స్కూల్ యాజమాన్యాన్ని ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు. **మౌలిక సదుపాయాలపై ఆరోపణలు :** వాణి స్కూల్ విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కూడా అందుబాటులో లేవని ఫ్లెక్సీల్లో పేర్కొన్నారు. శుభ్రత, తాగునీరు, క్రీడా సామగ్రి, శౌచాలయాలు వంటి అవసరమైన సౌకర్యాలు లేకపోయినా, స్కూల్ యాజమానం ఏటా ఫీజులను పెంచుతూ విద్యార్థులను తీవ్ర ఆర్థిక భారం మోపుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. **సీబీఎస్ఈ కరికులమ్ అమలుపై డిమాండ్:** అధిక ఫీజులు వసూలు చేయడంలో ముందుండే స్కూల్ యాజమాన్యం, పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని, వెంటనే సింగరేణి యాజమాన్యం స్పందించి విద్యా ప్రమాణాలను మాత్రం పాటించడంలో పూర్తిగా విఫలమవుతున్న పాఠశాలపై చర్యలు తీసుకొని పాఠశాలలో సీబీఎస్ఈ (%జదీూ%) కరికులమ్ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఇది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో కీలకంగా ఉంటుందని జేఏసీ నేతలు అభిప్రాయపడ్డారు. **సింగరేణి ఎండీకి విజ్ఞప్తి:** ఈ సమస్యను గమనించి తగిన చర్యలు తీసుకోవాలని, వాణి స్కూల్‌లో జరిగే అవ్యవస్థలను అరికట్టాలని, తక్షణమే విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించాలని సింగరేణి మేనేజింగ్ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు జేఏసీ సభ్యులు పేర్కొన్నారు. సింగరేణి ఆధ్వర్యంలోని స్కూల్ కావడంతో, ఈ వ్యవహారంపై సంస్థ అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. స్కూల్ యాజమాన్యంపై నిరసనగా ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతుంది. త్వరితగతిన సమస్య పరిష్కరించకుంటే, పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. ఈ సమస్యపై వాణి స్కూల్ యాజమాన్యం ఇంకా స్పందించలేదు. అధికారుల జోక్యం వల్ల విద్యార్థుల సమస్యలకు పరిష్కారం దొరికే అవకాశముందని ఆశ వ్యక్తమవుతోంది.




# వెంకటేశ్వర ఆలయంలో ఘనంగా సత్సంగం



**జగిత్యాల్ టౌన్, ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని నిజామాబాద్ రోడ్ , గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం, సమీపంలో ఐదు రోజుల క్రితం ప్రాణ ప్రతిష్ఠ జరిగిన అపురూప మైన పద్మావతి, గోదా, సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారికి ప్రీతిపాత్రమైన శనివారం సత్సంగ్ జరపడానికి ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి శనివారం నుండి ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు సత్సంగ్ జరపడానికి నిశ్చయించడం జరిగిందని సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తెలిపారు. నంబి వాసుదేవా చార్య, చేతుల మీదుగా ప్రతిష్ట జరిగిన ఈ దేవాలయం మహిమాన్వితమైనదిగా ప్రసిద్ధి చెందుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ నిర్వాహకులు యంసాని మహేష్, మరియు ట్రస్టు సభ్యులు, శ్రీ లక్ష్మీ గణేశా మందిరం కోటగిరి శ్రవణ్ కుమార్, భక్త బృందం, శనివారం రోజు సత్సంగం వందలాదిమంది సభ్యులచే ప్రారంభించడం జరిగింది. సత్సంగం అనంతరం గోవింద నామాలతో ఆలయం మారుమోగింది. అనంతరం భక్తులందరికీ నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు భక్తులు, మాతలు, వివిధ సత్సంగాల సభ్యులు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



## 2 బిహెచ్కె వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో
## డా. ఎమ్మెల్యే సంజయ్, మాజీ మంత్రి టీ. జీవన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




**జగిత్యాల అర్బన్, ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లాలో నూకపెల్లి అర్బన్ కాలనీ మున్సిపల్ లో కలిసినందున జగిత్యాల అర్బన్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ 2 బిహెచ్కె (4500 లొకేషన్) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మాజీ మంత్రి టీ. జీవన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నూక పెల్లి అర్బన్ కాలనీవాసులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ మంత్రి టీ. జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో మిగిలిపోయిన పనులు త్వరగా పూర్తి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గూడూరి రాజు, ఉపాధ్యక్షుడు బాలే వరుణ్, కోశాధికారి భోగ నాగభూషణం, సహాయ కార్యదర్శి కమటాల జగదీష్, కార్యవర్గ సభ్యులు తోట తిరుమల, చిరుత లావణ్య, తోట లావణ్య, బరిగే సుజాత కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



**కోనరావుపేట: ఏప్రిల్. 19 (ప్రజాజ్యోతి):** మండలం లోని పల్లిమక్త గ్రామానికి చెందిన చిద్రవేణి అంజయ్య ఇటీవల అనారోగ్య కారణాలవల్ల మృతి చెందాడు నిరుపేద కుటుంబామైన ఇంటి పెద్ద దిక్కు మృతి చెందడంతో కనీసం సొంత ఇల్లు లేక టెంటు కింద అంత్యక్రియలు నిర్వహించారని ఇట్టి విషయం లోకల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. గారికి తెలియజేయగానే తక్షణమే స్పందించి 50 కిలోల బియ్యం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా అందచేశారు. ఈ నిరుపేద కుటుంబానికి సహాయం చేసిన ఎమ్మెల్యే గారికి గ్రామ కార్యకర్తలు ధన్యవాదాలు తెలియజేశారు ఇందులో ఎ ఏం సి డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆనందం రాజిరెడ్డి రాములు ప్రభాకర్ నరహరి శ్రీనివాస్ మల్లేశం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి బాలుడు మృతి



**కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి:** ప్రమాదవశాత్తు ఓ బాలుడు బావిలో పడి మృతి చెందిన సంఘటన రేకుర్తి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది, రేకుర్తి 18వ డివిజన్ కార్పోరేటర్ సుధగోని మాధవి, కృష్ణ గౌడ్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సాలెహ్ నగర్ కు చెందిన మహమ్మద్ ఆహిల్(10) శనివారం ఉదయం మజీద్ కు వెళ్లి నమాజ్ చేసుకొని అక్కడినుండి మరో ఇద్దరు పిల్లలతో కలిసి వెంకటేశ్వర కాలనీ లోగల స్మశాన వాటికను అనుకోని వున్నా వ్యవసాయ బావిలో చేపలు పట్టుకోవడానికి వెళ్లారు, ప్రమాదవశాత్తు కాలుజారి మహమ్మద్ ఆహిల్(10) పడిపోయాడు, విషయం తెలుసుకున్న కార్పోరేటర్ సంఘటన స్థలానికి చేరుకొని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు ఫోన్ ద్వారా జరిగిన సంఘటనను వివరించగా ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ కు ఫైర్ స్టేషన్ కి సమాచారం అందించారు, ఫైర్ సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బావిలో నుండి బాలుడి మృతదేహాన్ని తీశారు, కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు,

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చందుర్తి సీఐ జి వెంకటేశ్వర్లు**



**కొనరావుపేట: ఏప్రిల్. 19 (ప్రజా జ్యోతి):** రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం రాత్రి కోనరావుపేట మండలంలోని మర్తన పేటలో పోలీస్ మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ. అపరిచితుల నుండి వచ్చే ఎస్ఎంఎస్, ఈమెయిల్స్, వాట్సాప్ లలో వచ్చే బ్లూ కలర్ లింకులను క్లిక్ చేస్తే మీ మొబైల్ లోని డాటా మొత్తం సైబర్ నేరగాల్ల చేతుల్లోకి పోతుందని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కి కాల్ చేయాలన్నారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సీసీ కెమెరాల ఏర్పాటు, రోడ్డు నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని ఒకవేళ ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్న రాతు పల్లి గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంటేషన్ ప్రారంభం

కాల్వశ్రీరాంపూర్‌ప్రజాజ్యోతి ఏప్రిల్ 19ఃకాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చిన్న రాతుపల్లి గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంటేషన్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శనివారం రోజున ప్రారంభించారు



ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సోనాయి టెంపుల్ శివరామకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై సి సీఎస్ పోలీసుల దాడి

**-పోలీసుల అదుపులో 7 గురు, 11,100/- రూపాయలు స్వాదీనం**

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 19,ప్రజాజ్యోతిఃజగిత్యాల జిల్లాలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వకోట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సి సీఎస్ పోలీసు లు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 7గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.11,100 /రూపాయలు, 7మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని మేడిపల్లి పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు.జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.కానిస్టేబుల్స్ రమేష్, అఫ్రోజ్, కమలాకర్, పాల్గొన్నారు.



# రైతును కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం కూనారం వెన్నంపల్లి తారుపల్లి పందిళ్ళ ఇప్పలపల్లె మల్యాల చిన్న రాతుపల్లితదితర గ్రామాల్లో గల వరి కొనుగోలు కేంద్రాలను ఆయన శనివారం రోజున ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణసదయ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శివ రామకృష్ణ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీం ఖాన్ సీఈవో శ్రీనివాస్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్థలకు ప్రాంతేతరుల పేర్లు

**-తప్పు పట్టిన తెలంగాణ వికాస సమితి-ప్రజల అస్తిత్వ పోరాటాలను గౌరవించాలని ప్రభుత్వానికి వినతి**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్,19(ప్రజాజ్యోతి):** తెలంగాణ సంస్థలకు ప్రాంతేతరుల పేర్లు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని తెలంగాణ వికాస సమితి తీవ్రంగా ఖండించింది. తాము ఏప్రాంతానికి, ఏ సామాజిక వర్గానికి వ్యతిరేకం కాదని,అయితే తెలంగాణ అస్తిత్వ పోరాటాన్ని, ఆకాంక్షలను గౌరవించాలని కోరింది.ప్రాంతేతరుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా, తెలంగాణలో వారి పేర్లు, విగ్రహాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించిన విషయాన్ని గుర్తు చేసింది.ఈ మేరకు తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని కృషిభవన్‌లో శనివారం సాయంత్రం 'తెలంగాణ రాష్ట్ర ప్రగతి గతం–వర్తమానము–భవిష్యత్తు' అనే అంశంపై జరిగిన సదస్సు తీర్మానించారు.ఈ సదస్సులోడాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం మాజీ వీసీ ప్రొఫెసర్ సీతారాం రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక అవరోధాలను ఎదుర్కొంటూనే అభివృద్ధిపథంలో పయనించిందని అభిప్రాయపడ్డారు. గత పదేళ్ల కాలంలో విద్య, వైద్య రంగాన్ని మినహాయిస్తేమిగతాఅన్నిరంగాల్లోప్రగతిగెంతులాకాకుండాపోల్ఎాల్ట్ జంప్‌లా దూసుకెళ్లిందన్నారు.తెలంగాణలో అభివృద్ధితో పాటు ఆదేశిక సూత్రాల అమలు కూడా సవ్యంగా జరిగిందన్నారు. ఆర్థిక నిపుణులు, విశ్లేషకులు డి. పాపారావు మాట్లాడుతూగత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాల కోసం రూ.10. 21 లక్షల కోట్లు ఖర్చు చేసిందని, దీనికి అదనంగా కేంద్రం నుంచి కేవలం రూ. 47, 312 కోట్లు మాత్రమే వచ్చాయన్నారు. తెలంగాణకు నుంచి కేంద్రానికి పన్నులరూపంలోవెళ్లేఆదాయంలోరూ.100లోరూ.16మాత్రమేతిరిగివస్తున్నాయన్నారు. దూసుకెళ్లిందన్నారు.తెలంగాణలో ఇటీవల ద్రవ్యోల్బణం తగ్గిందని ప్రస్తుత ప్రభుత్వం ఘనంగా చెప్పుకుంటున్నదని, కానీ దీని వెనుకున్న ప్రమాదాన్ని గమనించడం లేదని హెచ్చరించారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గడమే దీనికి ప్రధాన కారణం అన్నారు.ఇటీవలి తాజా గణాంకాలు చూస్తే ఈ విషయం బోధపడుతుందన్నారు. తలసరి ఆదాయం తగ్గుదల, జీఎస్టీ మార్చి నెలలో సున్నా శాతం నమోదవడం ఈ ప్రమాదానికి సంకేతాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు తెరిచి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని కోరారు.తెలంగాణ వికాస సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎర్రోజు శ్రీనివాస్ మాట్లాడుతూ. ఉమ్మడి కరీంనగర్ ప్రాంతానికి ప్రత్యేకమైన చరిత్ర ఉన్నదన్నారు. అనాథి నుంచి అన్యాయంపై తిరగబడే తత్వం ఈ నేలకు ఉందన్నారు. షోడశ జనపథాల్లో వింద్యా పర్వతాలకు ఈవల దక్షిణాపథంలో ఉన్న ఏకైక జనపథం అశ్మక ఇక్కడిదే అన్నారు. ఇక్కడ జరిగిన పోరాటాలన్నీ తెలంగాణ రాష్ట్ర ఉద్యమం సహా, మానవాభివృద్ధికి దోహదపడ్డాయన్నారు.తెలంగాణ వచ్చిన తరువాత ప్రజల జీవన ప్రమాణాలు, వ్యవసాయ రంగం, రైతుల స్థితిగతులు, కార్మికులు,




నిరుద్యోగుల సమస్యలు ఇలా అనేక అంశాలపై సమావేశాలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. దానికి కొనసాగింపుగానే ఈ సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సదస్సు భవిష్యత్తు తెలంగాణ రాష్ట్ర ప్రగతికి దోహదపడుతుందని భావిస్తున్నట్టు చెప్పారు. సదస్సుకు వచ్చిన వివిధ రంగాల నిపుణుల సూచనలు గపడుతాయన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన వికాస సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుయం. విజయానంద్ మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమం ప్రారంభించినప్పుడు ఇది విచ్ఛిన్నకర ఉద్యమమని, దేశ సమగ్రతను దెబ్బతీస్తుందని ఆదర్శాలు వల్లించి అడ్డుకోవాలని చూశారనీ, కానీ ఉవ్వెత్తున లేచిన ఆ ఉద్యమమే రాష్ట్రాన్ని సాధించుకుని దేశానికి మోడల్‌గా నిలిచిందన్నారు. వికాస సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు హెచ్. రవీందర్ మాట్లాడుతూ తెలంగాణలోని వివిధ వర్గాలు ప్రజలు వారి ఆకాంక్షలు నెరవేర్చుకోవడానికి ఉద్యమంలో పాల్గొన్న విషయాన్ని గుర్తు చేశారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ పదకొండు ఏండ్ల కాలంలో వారి ఆకాంక్షలు నెరవేరాయా? లేదా? ప్రగతి, అభివృద్ధి ఏ దిశలో పయనిస్తున్నాయనే అనే విషయాలను మదించడానికి తెలంగాణ వికాస సమితి పనిచేస్తుందన్నారు. ఈ క్రమంలో ఇటీవల హైదరాబాద్‌లో రాష్ట్ర బడ్జెట్ 2025–26 పై అన్నిపార్టీల ప్రతినిధులు, ఆర్థిక నిపుణులు, విశ్లేషకులతో విజయవంతంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించామన్నారు. దానికి కొనసాగింపుగానే తెలంగాణ వివిధ జిల్లాల్లో సదస్సులు నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు.సీనియర్ జర్నలిస్ట్ పరాంకుశం వేణుగోపాల స్వామి మాట్లాడుతూ తెలంగాణ సామాజిక అభివృద్ధి కోసం అన్నివర్గాల ప్రజలు పరస్పర సహకారంతో సమిష్టిగా ముందడుగు వేయాలని కోరారు. తెలంగాణలో పేద ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలకు వ్యతిరేకంగా సాగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టారు. దేశంలో ప్రకృతి వనరులు, సామాజిక సంపదలు పేదల కంటే కార్పొరేట్ వర్గాలకే ఎక్కువగా చేరుతున్నాయన్నారు. తెలంగాణ రాగానే సమస్యలన్నీ పరిష్కారం కావని, నిరంతరం జాగరూకతతో తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.శాతవాహన యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ క్రిష్ణకుమార్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయడం ద్వారా తెలంగాణ ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. అట్లాగే రైతు బంధు ప్రతీ ఊరు, ప్రతి వ్యక్తి ఆర్థికాభివృద్ధికి దోహదపడిందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఆసరి రాజు, పి. క్రాంతి కుమార్, బీఆర్ఎస్ విద్యార్థి నాయకుడు జక్కుల నాగరాజు, గుంజపాడు హరిప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, యువజన సంఘాల సమితి అధ్యక్షుడు శ్రీనివాస్, సాయికృష్ణ, అంజి, వేణుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవనశైలికి పోషకాహారం ముఖ్యం

**- అంగన్వాడీ మండల అధ్యక్షురాలు అల్లాడి శ్యామల**

**మల్లాపూర్ ఏప్రిల్ 19,ప్రజాజ్యోతి:** మహిళలు,బాలింతలు,పిల్లలు ఆరోగ్యకరమైన జీవన శైలికి పోషకాహారం ఉపయోగకరమైనదని అంగన్వాడి మండల అధ్యక్షురాలు అల్లాడి శ్యామల పేర్కొన్నారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మొగిలిపేట గ్రామంలో అంగన్వాడి సెంటర్ ఆధ్వర్యంలో శనివారం పోషకాహారం ప్రాముఖ్యత చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని గర్భిణి స్త్రీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ బరువు తక్కువ పిల్లలకు బాలామృతం ప్లస్సు గురించి తల్లులకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. బాలామృతం ప్లస్ కొలతలు వివరించి పేరైటీ తోటల ప్రాముఖ్యత పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, స్థానికంగా దొరికే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు,ఎక్కువమోతాదులో తీసుకోవాలని,గర్భిని బాలింతలకు అంగన్వాడి ఉపాధ్యాయురాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు మదీనా,రజిత,పుష్ప,ఆశకార్యకర్తలు లలిత,ప్రేమలత,విజయలక్ష్మి, నవ్య మహిళలు తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న వ్యసనం..

## పడిపోతున్న భవిష్యత్తులు

**- వేసవి వేళ మొబైల్ మాయలో యువత**



**రామగిరి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) :**
వేసవి సెలవులు వస్తే యువత విశ్రాంతి కోసం ఎదురు చూస్తారు. కానీ ఇప్పుడు ఫోన్‌లో బెట్టింగ్ ,పేకాట యాప్స్ ఓ కొత్త 'విశ్రాంతి'గా మారాయి. ఇది అలసటను తొలగించదు %-% భవిష్యత్తుని లాగేసే బరువుగా మారుతోంది. 17 ఏళ్ల లోకేష్ (పేరు మార్చబడింది) ఉదయం లేవగానే మొబైల్ తీసుకొని పేకాట యాప్ ఓపెన్ చేస్తాడు. మొదట 100 రూపాయలతో మొదలైన ఆట, కొద్దిగా గెలిచాడు. ఆనందంతో మరిన్ని యాప్స్ డౌన్‌లోడ్ చేసుకున్నాడు. మూడు నెలలలోనే తండ్రి ఫోన్ నుంచి యాప్‌లో డబ్బులు ట్రాన్స్‌ఫర్ అవుతూ లక్షన్నర నష్టం జరిగింది. ఒకరోజు తల్లి గమనించి ప్రశ్నించగానే, లోకేష్ రూమ్‌లో తలుపు వేసుకొని ఏడవడం మొదలెట్టాడు. "నాకు బతికే అర్హత లేదు" అన్న మాట విన్న తర్వాతే తల్లిదండ్రులకు విషయం తీవ్రంగా అర్థమైంది. ఇలాంటి ఘటనలు కొన్ని కుటుంబాల్లో జరుగుతూనే ఆఉన్నాయి %-% మరికొన్ని మాటల్లోనే దాచబడుతున్నాయి. మొబైల్‌లో పేకాట గేమ్స్ యువతను మాయలోకి లాక్కుంటున్నాయి. ఈ ఆటలు నమ్మకంగా మొదలై, "ఇంకోసారి గెలిస్తా" అనే భావనతో పునరావృతమవుతాయి. డబ్బు పోతుందో లేదోనన్న శ్రద్ధ కన్నా, గేమ్ ఓడిన బాధ ఎక్కువగా ఉంటుంది. అదే బాధ తిరిగి మరింత ఆడేలా చేస్తుంది. ఇది ఒక మానసిక పొరపాటు %-% ఒక వ్యసనపు వల.


వేసవి సెలవుల్లో యువకులు ఎక్కువ సమయాన్ని ఇంట్లో గడుపుతున్నారు. తల్లిదండ్రులు పని, కుటుంబ బాధ్యతల్లో బిజీగా ఉండగా, యువత ఫోన్‌లో మునిగి పోతున్నారు. బయటకు వెళ్లి ఆడే సంస్కృతి తగ్గిపోవడం,

**ఈ రోజుల్లో యువతలో ఫోన్ వినియోగం ఒక సాధారణమైన విషయంగా మారింది. అయితే, దీనివల్ల వ్యసనం ఏర్పడే ప్రమాదం అధికంగా ఉంది. స్మార్ట్‌ఫోన్ల ద్వారా సోషల్ మీడియా, గేమ్స్, వీడియోలు మరియు ఇతర వినోద కార్యక్రమాలు ఎక్కువగా ఆకర్షిస్తున్నాయి. ఇది వారి వ్యక్తిగత జీవితానికి, చదువుకు, శారీరక ఆరోగ్యానికి, మానసిక స్థితికి కూడా భంగం కలిగిస్తోంది.**

ఒంటరితనం పెరగడం వంటి అంశాలు కూడా దీనికి కారణాలు.

ఈ పరిస్థితుల్లో తల్లిదండ్రులు "మా వాడు అలాంటి పనులు చేయడు" అనే భావనను దాటి, నిజంగా ఫోన్‌లో ఏమవుతోందో గమనించాల్సిన సమయం ఇది. వారు ఉపయోగిస్తున్న యాప్స్, వినియోగ సమయం వంటి అంశాలపై కంట్రోల్ అవసరం.

కేవలం పర్యవేక్షణ కాకుండా, తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహపూర్వకంగా మెలిగి. వారి ఆసక్తులను గుర్తించి, సృజనాత్మకమైన దిశగా ప్రోత్సహించాలి. స్పోర్ట్స్, సంగీతం, డిజిటల్ డిజైన్, ఫొటోగ్రఫీ వంటి రంగాలు యువతను ఆకర్షించగలవు. ఫోన్‌ను మాత్రమే ఏకైక వినోదంగా మిగలనివ్వకూడదు. వేసవి సెలవులు%౫% వాస్తవానికి విశ్రాంతి కంటే ఎక్కువగా మార్గదర్శనం చేసే సమయం. యువత ఎలా తీర్చిదిద్దబడతారో %-% ఈ కాలమే వారిని నిర్ణయిస్తుంది. తల్లిదండ్రుల జాగ్రత్తలే వాళ్ల భవిష్యత్తుకి రక్షణ కవచం.



# నీట్ లో సత్తా చాటిన 'ఆల్ఫోర్స్'

**విద్యార్థులు సాధించిన**

**విజయానికి అభినందనలు తెలిపిన సంస్థ చైర్మన్..**




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి)**
నీట్ పరీక్ష ఫలితాల్లో అల్ఫోర్స్ జూనియర్ కళాశాల చరిత్రాత్మక విజయం సాధించిందని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కళాశాలలో ఆయన మాట్లాడుతూ.. ఐఐటీ, జేఈఈ (మెయిన్) 2025 ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తెలుపుటకు సంతోషిస్తున్నట్లు ఆయన ఆనందాన్ని పంచుకున్నారు. ఎన్. శరణ్య 49 వ ర్యాంకుతో అత్యున్నత స్థానంలో నిలువగా, పి. శ్రీహర్ష 244 వ ర్యాంకు, ఎన్. అనిరూద్సాయి 272, డి. విశాల్ 329, జె. వామిక 350, టి. ప్రణతి 456, యి. అంకిత్ సాయి 574 ,బి. అదిత్యా 630, టి. షివాత్మిక 646, వి. హృషికేష్ 703, మహ్మద్దుబ్బల్బాక్ 968, పవార్ తేజ్ పాల్ 1056 . 1148, 2.25 1270, 2. 1298, 1343, 5 1378 అర్.సుమిత్ కుమార్ 1637, డి.కార్తిక్ రెడ్డి 1826, మహ్మద్దుబ్బల్షన్ 1989, బి. విష్ణు 2000, వ ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ కీర్తిని మరింత ఇనుమడింపజేశారు. 1000 లోపు - 11 ర్యాంకులు, 2000 లోపు - 21 ర్యాంకులు, 5000 లోపు - 40 ర్యాంకులు ర్యాంకులు సాధించగా, 459 మంది విద్యార్థులు ఐఐటి (అడ్వాన్స్) పరీక్షకు అర్హత సాధించడం విశేషం. రాబోయే ఐఐటి (అడ్వాన్స్) పరీక్ష వ్రాయుటకు ఎంపికైన విద్యార్థులకు అత్యుత్తమ అధ్యాపక బృందముచే కోచింగ్ ఇవ్వబడును. పటిష్ట ప్రణాళికతో విద్యా భోధన మరియు నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదల మరియు అహర్నిషల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘన విజయం సాధించగలిగిందని ఈ సందర్భముగా తెలియజేశారు. రాబోయే ఐఐటి (అడ్వాన్స్) పరీక్షలో కూడ మా అల్ఫోర్స్ విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించి ప్రతిష్టాత్మక ఐఐటి లలో సీట్లు సాధిస్తారని నేను విశ్వసిస్తున్నాను.ప్రతి సంవత్సరము ఐఐటి, నీట్ పోటి పరీక్షలలో అల్ఫోర్స్ విద్యార్థులు రాణిస్తున్నందుకు నాకెంతో ఆనందంగా ఉంది. ఐఐటి జేఈఈ (మెయిన్) - 2025 ఫలితాలలో జాతీయస్థాయి అత్యున్నత ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ చిన్నారులను, వారి తల్లిదండ్రులను మన. స్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇంతటి ఘన విజయమునకు తోడ్పడిన మా అధ్యాపలు, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.




**ధాన్యం ఆరబెట్టేందుకు**

# నానా అవస్థలు

**చౌటుప్పల్ టౌన, ఏప్రిల్ 19 :** చౌటుప్పల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని శనివారం రైతులు ఆరబెట్టారు. రోజంతా మబ్బులు కమ్ముకొని ఉండడంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు రైతులు నానా అవస్థలు పడవలసి వచ్చింది.

శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం రాశుల కిందకు నీరు చేరు కుంది. సీసీ కల్లం పై పోసిన సుమారు 50 మంది రైతులకు చెందిన ధాన్యం రాశులు తడిశాయి. వాన నీరు రాశుల కిందకు చేరడంతో ఈ పరిస్థితి నెలకొంది. అందులో 10నుంచి 15మంది రైతులకు చెందిన ధాన్యం రాశులు ఎక్కువగా తడిసి పోయాయి. ఐదారుగురి రైతుల కు చెందిన ధాన్యం వాన నీటిలో కొంత దూరం కొట్టుకు పోయింది. ఇదంతా కూడ సీసీ కల్లంపై రాశులు పోసిన ధాన్యం పరిస్థితి. గత పది సంవత్సరాల నుంచి రెండు సీజనలలో వచ్చే ధాన్యాన్ని రైతులు మార్కెట్ యార్డుకు తీసుకురావడం, వర్షాలు కురిసి తడిసిపోవడం ప్రతి సారీ జరుగుతున్న ఒక తంతుగా మారింది. సీసీ కల్లంపై పోసిన ధాన్యం రాశులకే ఈ సమస్య ఎదురవుతోంది తప్ప మిగతా ధాన్యం రాశులకు వానతో పెద్ద సమస్య రావడం లేదు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్




**జగిత్యాల టౌన్,ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జగిత్యాల వారి ఆధ్వర్యంలో చలిగల్ వ్యవసాయ మార్కెట్లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, డిసిఓ మనోజ్,మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, ఎమ్మార్వో శ్రీనివాస్ ,మాజీ ఏఎంసి చైర్మెన్ లు దామోదర్ రావు,నక్కల రాధ రవీందర్ రెడ్డి,సెక్రటరీ రాజశేఖర్,డైరెక్టర్ గంగరాజం,నాయకులు బాల ముకుందం,సురేందర్ రావు,నారాయణ రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మల్లాపూర్ ఏప్రిల్ 19,ప్రజాజ్యోతి** రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి మద్దతు ధర పొందలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చేర్మెన్ నేరెళ్ల మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చేర్మెన్ నేరెళ్ల మోహన్ రెడ్డి,మల్లాపూర్ ఏఎంసి చైర్మన్ అంతడ్పుల పుష్పలత-నర్సయ్య కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి మద్దతు ధర పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు, సహకార శాఖ మెట్పల్లి అధికారి శ్రీనివాస్,ఏఈఓ వంశీ, సంఘ కార్యదర్శి కొత్తపల్లి రవితేజ, సంఘ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## జెఇఇ మెయిన్స్-2025 ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యాసంస్థలు ప్రభంజనం

**కరీంనగర్ టౌన్,ఏప్రిల్ 19,ప్రజాజ్యోతి:** శనివారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్-2025 ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యాసంస్థలు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించినట్లు శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ రమేశ్ రెడ్డి తెలిపారు,ఈ సందర్భంగా కాలశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యతిదిగా చైర్మన్ రమేశ్ రెడ్డి హాజరై ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు,అనంతరం ఆయన మాట్లాడుతూ అనునిత్యం పర్యవేక్షణ జెఇఇ మెయిన్స్ పరీక్ష నిర్వహించే వరకు శ్రీచైతన్య విద్యార్థులలో అత్మస్థైర్యం నింపడం వలన ఈ రోజు ఇంతటి ఘన విజయం సాధించామని తెలిపారు,జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థుల్లో యం.రోహిత్ 17,టి.కుందన్ 814,పి.ఈశ్వర్ ముఖేష్ 1275, యం. అంజలి 2575,బి.అక్షర 2992,యం. తరుణ్ 5949,జి.నందిని 7464 ర్యాంకులు సాదించారన్నారు,20,000 లోపు 15 మంది విద్యార్థులు అడ్వాన్సుడ్ క్వాలిఫై అయ్యారని తెలిపారు,ఈ విజయ సాధనకు ప్రత్యక్షంగా,పరోక్షంగా తోడ్పడిన ఆధ్యాపక బృందానికి చైర్మన్ అభినందనలు తెలిపారు,ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి,డీన్ జగన్ మోహన్ రెడ్డి,జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మల్లారెడ్డి,రాధాక్రిష్ణ, మోహన్ రావు,ఎజియం శ్రీనివాస్,అధ్యాపక,అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.




## రన్ ఫర్ జీసస్ జగిత్యాలలో క్రైస్తవుల ర్యాలీ



**జగిత్యాల్ టౌన్,ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి):** గుడ్ ఫ్రైడే, ఈస్టర్ను పురస్కరించుకొని శనివారం జగిత్యాల పట్టణంలో జగిత్యాల నియోజక వర్గం పాస్టర్స్, ఇవాంజెలిస్ట్ అసోసియేషన్ ఆద్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా మిషన్ కాంపౌండ్లో ఉన్న సీఎస్ఐ చర్చి నుంచి కొత్త బస్టాండ్ వరకు శాంతియుతంగా ర్యాలీనీ నిర్వహించారు. ర్యాలీని జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జచరయ్య, దినకర్, జాన్ విక్లెఫ్, కిరణ్, మధుకర్, జగిత్యాల మండలం క్రిస్టియన్ అసోసియేషన్ పాస్టర్స్ అలాగే యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో బడీడు పిల్లలను చేర్పించండి

**- స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం చంద్రమోహన్ రెడ్డి**



**మల్లాపూర్ ఏప్రిల్ 19,ప్రజాజ్యోతి:** బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం మల్లాపూర్ మండలంలోని పాత దాంరాజ్ పల్లి లో ప్రాథమికోన్నత పాఠశాలలో ముందస్తు బడిబాట కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే ఉద్దేశంతో ఉపాద్యాయులు బడిబాట కరపత్రాలను రూపొందించడం అభినందనీయమన్నారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తల్లిదండ్రులు,గ్రామస్థులు సహకరించాలని కోరారు.విద్యార్థుల సంఖ్యను పెంచి వారి సర్వతోముఖాభివృద్ధికి,పాఠశాల అభ్యున్నతికి కృషి చేయాలని ఉపాద్యాయులకు సూచించారు. అనంతరం గ్రామంలోని పలు కాలనీల్లో ఉపాద్యాయులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాల కు పంపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్,మాజీ సర్పంచ్ మైదాసు శ్రీనివాస్,వీడీసీ చైర్మన్ గజ్జి రాజారెడ్డి,నాయకులు కొమ్ముల చిన్నారెడ్డి,సుతారి రాజేందర్, బోయిని హన్మాండ్లు,ఇప్పపెల్లి గణేష్, మొగిలి రాజేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వనిత,ఉపాద్యాయులు భవాని, అరుణ్, అనురాధ,జేమ్లా నాయక్, రమ్య,అంగన్ వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## గెలిస్తే గర్వం... ఓడితే నిరాశ చెందొద్దు : ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**-గంగపుత్ర భీష్మ క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరై టోర్నమెంట్ ను ప్రారంభించారు.**



**జగిత్యాల టౌన్, ఏప్రిల్ 19,(ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణం గీతా విద్యాలయం గ్రౌండ్లో నిర్వహిస్తున్న గంగపుత్ర భీష్మ టోర్నమెంట్ను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శనివారం ప్రారంభించారు. తెలంగాణ గంగపుత్ర ఐక్యత యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ పోటీల్లో సుమారు 20 జట్లు పాల్గొంటున్నాయి. క్రీడాకారులను ఎమ్మెల్యే పరిచయం చేసుకున్నారు. సంజయ్ కుమార్ క్రికెట్ ఆడి టోర్నమెంట్ను ప్రారంభించారు. ఏటా నిర్వహించే పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపే ధ్యేయంగా స్నేహపూర్వకంగా పాల్గొనాలని సూచించారు. క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు ముందుగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్ ,23 వార్డు మాజీ కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్,గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆరు ముళ్ళ పవన్,చైర్మన్, పల్లికొండ ప్రవీణ్ గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ అధ్యక్షులు సముద్రాల తిరుపతి, తెలంగాణ గంగపుత్ర ఐక్యత యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లికొండ ప్రవీణ్ ,గంగపుత్ర ఐక్యత యువజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బట్టు రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

